ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 24-12-1972

సీరియల్ నవల :

సావిత్రి

మేడం రామసుబ్బమ్మ

శూన్యంలోకి చూస్తూన్న సావిత్రి భుజం మీద చెయ్యిపడింది. ఆమె యించుక విరక్తితయై ప్రక్కకు చూచింది. కల్యాణి నవ్వుతోంది. శుభవార్త చెబుతూన్నట్లు చెవిదగ్గరికి వంగి "మా యింటో రెండు గదులు ఖాళీగా ఉన్నయ్. మీ రందులో హాయిగా ఉండొచ్చు". అన్నది కల్యాణి. సావిత్రి కళ్ళలో కృతజ్ఞత మెరిసింది. "కళ్యాణిగారూ! మీరు నా కోసం చాలా శ్రమపడ్డారు. మీకు థాంక్స్ చెప్పేకన్నా యీ పేదరాలు ఇంకేమి ఇచ్చుకోగలదు?" అన్నది సావిత్రి ఒక్క సిట్టార్పు విడిచి.

"నో, నో,-ఆథాంక్స్ మా అన్నయ్యకి చెప్పుకోవాలి. నరే కాని మీ రెప్పుడు చేరతారు?"

"రేపు పొద్దున్నే పెట్టే బేడతో మీ యింటో వాల్తాను"

గోడగడియారం పదికొట్టింది. ఇంటిలో నుంచి కామేశ్వరి వచ్చింది. ముగ్గురూ స్కూలుకు బయలుదేరారు. కల్యాణి సావిత్రుల పరిచయం ప్రారంభమై మూడు రోజులే అయింది. ఇద్దరూ గర్ల్స్ హైస్కూలులో పంతులమ్మలు-కల్యాణి బి.యస్.సి బి,ఇడి-సావిత్రి బి.ఏ బి ఇ.డి. సావిత్రి ఒక్కవారం క్రితం ట్రాన్స్ఫర్ మీద ఆ వూరు వచ్చింది. కామేశ్వరి అదే పాఠశాలలో సెకండరీ గేడు ఉపాధ్యాయిని ఆ వూళ్లో ఇల్లు దొరకటం కష్టమని తెలిసి నాలుగైదు రోజులు పోయాక ఇల్లు చూసు కుందురని. కామేశ్వరి సావిత్రిని తన యింట్లో పెట్టుకుంది. వారం గడిచినా ఇల్లు దొరకటం గగనం అయింది: ఈ విషయం కామేశ్వరి కల్యాణితో చెప్పింది. నన్నగా ఎర్రగా విరజాజి తీగెలా ఉన్న సావిత్రి ప్రథమ పరిచయంలోనే కల్యాణి హృదయాన్ని ఆకర్షించింది కలల్లో తేలిపోయే దేవకన్యలా మురిపించే మోహినిలా ఆమె కల్యాణి కంటికి కనిపించింది. అపూర్వమైన అనుబంధమేదో కల్యాణి హృదయాన్ని వెనవేసి సావిత్రితో బంధించింది.

రెండంతస్థుల మేడముందు బండి ఆగింది. కల్యాణి సావిత్రిని చూచి "ఇదే మనయిల్లు"అన్నది. సావిత్రి కనుబొమ్మలు వంకర తిరిగాయి. తానేదో సామాన్యమైన యిల్లు అనుకుంది. ఆ భవనమే చెబుతుంది "ఇందులో నివసించే వారు లక్షాధికారులు" అని అడుగు ముందుకు వేసేందుకు సావిత్రికి మనస్కరించలేదు కాని గత్యంతరం లేదు. ముక్కుతాడు పట్టలాగినట్లు బలవంతంగా ఆ భవన ప్రాంగణంలో పాదం మోపింది. కల్యాణి "బాగుందా యిల్లు?" అని ప్రశ్నించినప్పుడు సావిత్రి మౌనంగా తల ఊపింది.

"మీరు వంట గింట రేసుకోనవసరం లేదు అలా "కాలింగ్‌బెల్"మీటనొక్కండి. మా వంట మనిషి భోజనం తెచ్చి వడ్డిస్తుంది. లేదా మీరు ఓపిక ఉంటే తిన్నగా మా"డైనింగ్ హాల్"లోనికి రండి మాతో కలిసి సరదాగా భోంచేయవచ్చును"..... కల్యాణి చెబుతూనే ఉంది. "వద్దు వద్దు నేను వంట చేసుకోగలను" అంది సావిత్రి అవ్యక్త స్వరంతో-సావిత్రిపై అంతస్థులో ఉన్న ఐదారుగదుల్లో ఒక దానిలో ప్రవేశించింది. కల్యాణి మాటిమాటికీ అదీ యిదీ-చెబుతూనే ఉంది. ఆమె ఎందుకలా బీతిల్లుతూ ఉందో కల్యాణికి అర్థం కాలేదు. కల్యాణి "మీ సొంతవంట సంగతి తర్వాత చూచుకుందురు గాని యీ పూట మాతో అరగించక తప్పదు" అన్నది లాలసగా

"ఆ, ఇకచాలు వారికి వడ్డించు"అతని మాటలువింటూనే సావిత్రి తలతి"అక్కర లేదు" అన్నది. "అన్నయ్య మాట విని కాస్త ఎక్కువ అన్న వడ్డించుకోడి అతిథులు కడుపునిండా భోజనం చెయ్యాలి" అన్నది కల్యాణి. అన్నా చెల్లెళ్లమధ్య కూర్చున్న సావిత్రికి ముళ్ళ మంచె మీద కూర్చున్నట్లుంది. భాస్కర్ ఏదో ఒక మాట నెపంలో మాటికీ సావిత్రి వంక చూస్తున్నాడు ఆమె చెవులకు సామాన్యమైన దుద్దులు తప్ప వేరే ఆభరణాలు లేవు అయినా ఆమె ముఖకవళికలు అత్యంత మనోహరంగా కనిపిస్తూండటానికి. మరపురాని ప్రత్యేకాకర్షణ ఆమెలో ఏమూల దాగి ఉందోనని పదే పదే ఆతడామె మూర్తిలో పరిశీలిస్తున్నాడు. ఆమె పలుకుతున్న ప్రతి అక్షరం మంత్ర ధ్వనిలా అతన్ని మై మరపించేసూ ఉంది. "కల్యాణీ! మీరింకా పాయసం వడ్డించుకోలేదుటే?" అన్న కంఠ స్వరం విని సావిత్రి తలతిప్పి చూచింది "మా అమ్మ వర్ధనమ్మ" పరిచయం చేసింది కల్యాణి. సావిత్రి లేవబోయింది. ఆ మె వారి మధ్య "భోంచేయండమ్మా" అన్నది. తన కిడ్డల మధ్య ఆ ప్రౌఢ అమ్మాయి కూర్చోవటం ఆమెకు కాస్త కోపాన్ని కలిగించింది. అదీ కాక తన ప్రియకుమారుడు మాటి మాటికీ సావిత్రివంక చూడటం ఆమె గమనించక పోలేదు. వయసుతెచ్చే ముప్పెలాంటిదో అనుభవశాలిని యగు వర్ధనమ్మకు బాగా తెలుసు. భాస్కర్ తలచంకచూచి ఆమె ముఖ వాలకం గమనించి ఆ అమ్మాయి మీద తల్లికేమి సదభిప్రాయం కలగలేదని ఊహించాడు చెయ్యి కడుక్కునేందుకు సావిత్రి కాస అవతల ఉన్న 'వాష్‌బేసిన్' వద్దకుపోయింది ఆ కాస్త ఎడంలోనే వర్ధనమ్మ కూతురును చూచి "రోజా మనిషిటోనే భోంచెయ్యమన్నావా?" అంది. కల్యాణి చిరచిరలాడుతూ "అబ్బబ్బ, ఈ ఒక్క రోజేలేవే ఆమె నీ వనుకున్నంత ముద్దుకాదులే" అన్నది కఠినంగా సావిత్రి వెళ్ళిపోబోతూ "నమస్తే అమ్మా" అని చేతులు జోడించింది. ప్రసన్నతతోకూడిన సావిత్రి ముఖంచూచి వర్ధనమ్మ తడబడుతూ "రాత్రికి గూడా భోజనానికి రామ్మా" అన్నది.

"క్షమించండి. మీకిప్పటికే చాలా శ్రమ యిచ్చాను. "సెలవు" ఉంది. నేను వంట చేసుకోగలను" అటూ మేడపైకి వెళ్ళిపోయింది.

"ఎవరీ పిల్ల?" అనుకుంటూ వర్ధనమ్మ పూజా మందిరంలోనికి వెళ్ళిపోయింది.

* * *

(2)

ఆవేళ హైస్కూలులో జీతాలు ఇచ్చారు. సావిత్రి జీతం తీసుకున్న వెంటనే వందరూపాయలు తల్లికి మనియార్డరుచేసింది. మిగిలిన డబ్బుతో తాను నెలంతా గడుపుకోవాలి. సాయంకాలం ఇల్లు చేరుకున్న వెంటనే వస్త్రం ప్రారంభమైంది మేడచుట్టూ ఉన్న ఎత్తైన చెట్ల నందులగుండా దూసుకుని పూల పందిరుల మీద పట్టీలుకొడుతూ చలగా సుగంధం వెదచల్లుతూ పిల్ల వాయువుల గదిలో ప్రవేశించి సావిత్రి అవయవాల్ని లాలనగా స్పృశించాయి. సావిత్రి హృదయం పులకరించింది. కిటికీ నందుల్లోతల ఆనించి ఆకాశం వేపుచూచింది. పేపు పటలాలు మదగజాల్లా ఢీ కొంటూ స్వైర విహారంచూస్తూ ఉన్నవి. ఒక్కొక్క నీటి చుక్కా "టప్ టప్ మని-ఏట వాలుగావచ్చి సావిత్రి కను రెప్పలని తాడిస్తున్నవి. సావిత్రి కంఠం మేల్కొన్నది. ఆ పయత్నంగా ఆమె "నీలమేఘశ్యామా! రామా" అన్న చరణం అందుకొన్నది. ఆ గానం సెలయేరులా మెలికలు తిరిగింది అల్లా పొంగింది జలపాతంలా దుమికింది ఆమె సహజ గాయని!

బయట వరండాలోనుంచి లోపలికి వస్తున్న భాస్కర్ కాళ్ళు బంధించబడినాయి. పాట ఆగిపోయింది. అది గానమా? లేక వీణ తంతులు గాలి ఒరపిడికి అలా మోగుతున్నాయా? అని భాస్కర్ కొన్ని క్షణాలు సంభ్రమించాడు.

సావిత్రి భాస్కర్ ఇంటిలో అడుగు పెటి ఒక్కనెల అయింది. వచ్చిన మొదటి రోజు భోజనాల దగ్గర ఏమి మాట్లాడింతో కాని ఇక నామె మాట్లాడగా భాస్కర్ విన్నదిలేదు. తిన్నగా ఆమెను కన్నదీ లేదు. కల్యాణితో ఆమెనుగూర్చి భాస్కర్ ప్రశ్నించితె "ఆమె స్వభావం చాలా గంభీరమైనది. మనస్సులో ఏం ఉందో గహించటం కష్టం అన్న య్యా!" అంటుంది. ఈ ఆడవాళ్ళు ఎందుకలా ఉంటారో అతనికి అర్థం కాలేదు

ఆవేళ కల్యాణి ఇంకో అమ్మాయిని వెంటపెట్టుకొని సావిత్రి వద్దకు వచ్చింది సావిత్రి తలుపుతీసి "రండి! రండి! కూర్చోండి" అని సాదరంగా ఆహ్వానించింది "మా మేనత్త కూతురు. పద్మ. బి. యస్ సి. ఫైనల్ చదువుతోంది. ఈ యింటికి రాబోయే కోడలు మాఅన్నయ్యకు కాబోయే అర్ధాంగి అయన నమ్మతినే" అన్నది కల్యాణి సావిత్రి యిచ్చిన కాఫీ కప్పులో తిరగబోస్తూ సావిత్రి పద్మను పరిశీలనగా చూచింది. "హే భగవాన్! జన్మనిచ్చావు - సౌందర్యతత పెరిగే కొద్దీ సిగ్గంటే ఏమిటో తెలియజేశావు. వంటి నిండా బట్టలు కట్టుకోవలసిన మనుషులు ఇలా తమ అవయవాల్ని నగ్నంగా ప్రదర్శించుకుంటూ అదిమజాతిని తలవింపచేస్తున్నారు! ఇదేమి ఫేషన్ తండ్రీ!" అనుకున్నది లోలోపల సావిత్రి పద్మ కుర్చీలో కూర్చుండి కాఫీ చప్పరిస్తూ ఒకచేత్తో విలాసంగా 'బానిటీ బాగ్' ఊపుతూ సావిత్రిని నఖ శిఖ పర్యంతం చూచింది. సాదా వాయిల్ చీరలో సహజమైన అందం. మెరిసిపోయే కన్నుల్లో మూర్తీభవించిన గాంభీర్యం-కల ఆ మె తో "నీవేనా సావిత్రి!" అన్నది పద్మ. "నేనె" అన్నది సావిత్రి. వర్షపు జలు ఒక్కసారి లోపలికి విసరుకొట్టింది. సావిత్రి కిటికీ తలుపులుమూసి లైటు వెలిగించింది. కల్యాణి.

మో చేతిని సోఫా మీద అన్చి ఒత్తి గిల్లుతూ- "సినిమాకు పోవాలనుకుని నీ కోసం వచ్చాము సావి తీ! వర్షం వచ్చి పడింది "అలటూ స్నేహపూరితమైన కళ్ళతోచూచి "ఒక్క పాట పాడు సావి తీ" అన్నది. సావిత్రి పైటను తల మీదికి లాక్కుని కల్యాణి ప్రక్కనే కూర్చున్నది. పాట పూర్తయిం తరువాత పద్మ

(మిగతా 6 వ పేజీలో)

పలువురికి జీవనోపాధినిస్తున్న కంటళ్ళ పరిశ్రమ

కోహెడా సర్వతోముఖాభివృద్ధి

స్వాతంత్ర్యం లభించి యిప్పటికి 25 సంవత్సరాలకాలంలో మనం సాధించిన విజయాలను గూర్చి జరిపిన కృషి ని గూర్చి యీ రజతోత్సవ సందర్భంలో సమీక్షించుకోవడం సహజం. స్వతంత్ర భారతంలో సాధించినదేమిటి? అని ఎవరైనా మనను అడగవచ్చు. అయితే మనం సాధించిన విజయాలు చాలానే ఉన్నాయని చెప్పవచ్చు.

మన దేశం ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో గమనార్హమైన అభివృద్ధిని సాధించింది. ఈనాడు భారతదేశ గ్రామీణ పొంతాలు పచ్చని పంట పొలాలతోను, గ్రామీణ, కుటీర పరిశ్రమలతోను, సంతుష్టితో కూడిన ఆనందోత్సాహలతోను కళకళలాడుతున్నాయి. ఈనాటి గ్రామాలకు 25 సంవత్సరాలకు పూర్వపు గ్రామాలకు ఎక్కడా పోలికలు గానీ, పొంతన గానీ లేదు. పంచాయతీరాజ్ పథకాలు, సమాజాభివృద్ధి కార్యక్రమాల పుణ్యమా అంటూ గ్రామాలలో గణనీయమైన అభివృద్ధి సాధించబడింది

గ్రామీణ స్వరూప,స్వభావాలమార్పుకు, సంపూర్ణ వికాసానికి చక్కని ఉదాహరణ కోహెడా గ్రామం. గత 25 సంవత్సరాల కాలంలో భారత దేశ గ్రామీణ ప్రాంతాలలో వివిధ రంగాలలో సాధించిన ఘన విజయాలకు, అభివృద్ధికి ప్రతీక కోహెడా గ్రామం

పంచాయతీ సమితి కార్యస్థానమైన హయత్‌నగర్‌కు 8 కిలో మీటర్ల దూరంలోను, హైదరాబాదుకు 24 కిలో మీటర్ల దూరంలోను ఉన్న కుగ్రామం కోహెడా. ఈ గ్రామ జనాభా 4,300 ఉంటుంది. వారిలో చాలా మంది రైతులు.

ఈ ప్రాంతాన్ని పరిపాలించిన "కోయ దొరల" పేరుతో యీ గ్రామనామం వ్యవహరించబడుతున్నదని గ్రామంలోని ఒక వృద్ధరైతు పేర్కొన్నాడు. ఇది నాసర్ నవాబుద్దవ్లా అధీనంలోని జాగీర్ గ్రామం ఇక్కడి గోపాలస్వామి, రంగనాయకస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాలు, శివాలయం వంటి అనేక దేవాలయాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం హార్వి ఏప్రిల్ కాలంలో గోపాలస్వామి దేవాలయంలో భారీ ఎత్తున ఉత్సవాలు జరుగుతుంటాయి. పరిసర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో ప్రజలు ఈ ఉత్సవాలలో పాల్గొంటూ పూజలు చేస్తుంటారు. ఈ గ్రామంలో ఒక పనీడు కూడా ఉన్నది.

25 సంవత్సరాల క్రితం జాగీర్ గ్రామమైన కోహెడా. హైదరాబాదుజిల్లాలోని వెనుకబడిన గ్రామాలలో బాగా వెనుకబడిన గ్రామం తగిన రాకపోకల సౌకర్యాలు లేకపోవడంవల్ల వర్షకాలంలో యితర ప్రపంచంతో యీ గ్రామానికి సంబంధాలులేకుండా ఉండేది హయత్‌నగర్ వాసు, చదువు తుంది తెలంగాణాలోని యితర గ్రామాల

మంచినీటి సరఫరాకు ఏర్పాటైన నల్లాలు

భూములు దాటినమీదటనే హైదరాబాదుకు రావడం అక్కడి ప్రజలకు బహ్మప్రదమత్వంగా ఉండేది ఈ వాగువద్ద రెండు, మూడు రోజులవరకూ పడిగాపులుపడి ఉండే వారమని యిప్పటికీ అక్కడి ప్రజలు పూర్వపు రోజులను గుర్తుచేసుకుంటూ ఉంటారు. విద్యాసౌకర్యం అనేది వారికి గగన కుసుమం అక్కడ అక్షరాస్యుల సంఖ్య వ్రేళ్ళమీద లెక్కించవచ్చు. మాండాతలనాటి సేద్యపు పద్ధతులలో ఉండే వారి

సి. వి. సరసింహారెడ్డి

వ్యవసాయం లాభసాటిది ఏమాత్రం కాదు. పెర్లకుసోకే తెగుళ్లు పశువులకువచ్చేరోగాలు నివారించబడేవేకావు.

వైద్య సదుపాయాలు శూన్యం. కలరా, మశూచి. ప్లేగువంటి అంటు వ్యాధులలో ప్రజలు చనిపోయేవారు. మలేరియా విస్తృతంగా వ్యాపించి ఉండేది వ్యవసాయానికి వెన్నెముకలాంటి పశువులుసుగార్చి ఎవరూ తగిన శ్రద్ధపహించే వారు కాదు. అనేక రోగాలతో అధిక సంఖ్యలో పశువులు చనిపోతూఉండేవి. ఆ కారణంగా రైతులు ఎసలేసి సమస్యన్ని పొందేవారు. కష్టంగా చెప్పాలంటే దారిద్ర్యం. అజ్ఞానంవిలయతాండవం చేసేవి ఇది స్వాతంత్ర్యానికి పూర్వం కోహెడాస్థితి

అయితే ఇప్పటిదాని స్వరూపమేమిటి? ఈనాటి కోహెడా భిన్నమైన కథ చెప్పుతుంది తెలంగాణాలోని యితర గ్రామాల హరిజనే అయినా హయత్‌నగర్ పంచాయతీ సమితిలో అత్యధికమైన గ్రామంగా మన్ననలందుకుని విశిష్టస్థానం పొందిన గ్రామం యీనాటి కోహెడాగ్రామం. ప్రజల అమితమైన దీక్ష, పురోగమనకాంక్ష యీ గ్రామంస్వరూపాన్ని పూర్తిగామార్చివేసింది

గ్రామపంచాయతీ

ప్రజలు తమ గ్రామ సమస్యలను తామే పరిష్కరించుకుంటూ, గ్రామాభివృద్ధిలో వారు ప్రత్యక్షంగా పాల్గొనడానికి వీలుగా 1950లో మొదటిసారిగా గ్రామ పంచాయతీని ఏర్పాటు చేశారు. కోహెడా గ్రామ అభివృద్ధికి యిది మొదటిమెట్టు. ఈ గ్రామ పంచాయతీలో ఇద్దరు మహిళలు, ఇద్దరు హరిజన సభ్యులతోసహా పదకొండు మంది సభ్యులు ఉన్నారు. శ్రీ ఎస్. బాల్ రెడ్డి సర్పంచ్ గా వ్యవహరిస్తున్నారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి సమీకృత పథకాన్ని రూపొందించారు రాక పోకల సౌకర్యాల కల్పన, నీటి సరఫరా, వీధిదీపాలు, బలహీన వర్గాల వారికి యిండ్లు నిర్మాణం, పాఠశాల భవనం, ముదుగుంటి పారుదల, విద్యుచ్ఛక్తి సరఫరా, ఆయుర్వేద వైద్యశాల, ఆరోగ్య ఉపకేంద్రం, పశు వైద్యశాల, గ్రామీణ మార్కెటు మొదలైనవాటికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు

పరిశుభ్రమైన గ్రామం

విశాలమైన రోడ్లు, మురుగునీటికాలువల సౌకర్యాలతో గ్రామం ఎంతో పరిశుభ్రంగా కనబడుతుంది. 66 విద్యుచ్ఛక్తి వీధి

(మిగతా 6వ పేజీలో)

మట్కా మహిమ

—బదూరి నరసింహం

హైదరాబాదుకు వందమైళ్ళ దూరంలో ఉన్నదా ఊరు. ఆరోజు డిగ్రీక్లాస్ రిజల్ట్స్ బస్సుస్టాండులో అక్కడక్కడా తచ్చాడుతున్న విద్యార్థులు కనీసం ఓవంద మందైనా వుంటారు. హైదరాబాద్ బస్సు పది గంటలక్కా నిరాదు. అప్పటి దాకా ఆ ఊరి ప్రజలు దినపత్రిక ముఖం చూశ్శారు.

సినిమా పోస్టర్ల క్రిందుగా గోడల మీద అడ్డదిడ్డంగా వ్రాసివున్న ఎన్నికల నినాదాలు చదువుచూ కామేశం ఏవేవో ఆలోచనల్లో మునిగి పోయాడు.

"నిరుద్యోగమును నిర్మూలిస్తాం
న్యాయం, ధర్మం నిలవాలన్న
పెరిగే ధరలను అరికట్టేస్తాం
త్రాసు గుర్తుకే మీ ఓటన్నా"

ఇంచు మించు అన్ని పార్టీల నినాదాలూ ఎంతో ప్రజాక్షేమాన్ని కాంక్షిస్తూ వ్రాసినవే

కథానిక

మొన్నటి ఎన్నికల్లో మొట్ట మొదటిసారి తను ఓటు వేశాడు. తను ఓటేసిన అభ్యర్థి గెలిచాడుకూడా. మరి తనకు ఉద్యోగం దొరుకుతుందా! ఏమో! ప్రయత్నమంటూ చెయ్యందే ఎలా చెప్పటం!

"హలో! కామేశం" ఏపరిదో చేయి భుజం మీద పడగానే వెనక్కి తిరిగాడు "ఉటి పుస్తకాల పురుగువే అనుకున్నా. నీకూవుందీ సినిమాల పిచ్చి" అంటూ పలకరించాడు. రాజేంద్ర.

అరక్షణం అర్థంకాకతెల్ల మొహమేశాడు కామేశం. "ఈజ్యోతిలక్ష్మి వుంది చూడూ నిజంగా పిచ్చెక్కిస్తుందంటేనమ్ము"అంటూ ఒ పోస్టరుకేసి చూపించాడు. రాజేంద్ర.

తనంత వరకూ సినిమా బొమ్మలు చూస్తున్నాను కాబోలనుకుని రాజు మొదట అలా అని వుంటాడని సరిపెట్టుకున్నాడు కామేశం. సినిమాలకూ అతనికీ ఉప్పు, నిప్పు సంబంధం.

అసలు కామేశం ఎప్పుడో పురాణ యుగంలో పుట్టాల్సినవాడు. రెడ్డెల్ల క్రితం తన క్లాస్‌మేట్ సత్యం అనను గూడా అన్నాడు" "ఓరేయ్ కామూ! నువు కలి యుగంలో తప్పి పుటావురా" అని సత్యం ఎందుకలా అన్నాడో ఎంత ఆలోచించినా అర్థమవలేదు కామేశానికింతవరకూ.

రాజు, సత్యంలు ఇద్దరు ఒక కట్టు, ఎక్కడి కెళ్ళినా ఇద్దరూ కలిసే తిరుగుతారు. చదవడం మాత్రం పూజ్యం తనే ప్పుడు కలిసినా ఏదో అంటరాని వాణ్ణిగా, అనహ్యంగా మాట్లాడే వారు "వీరు ఈ జన్మలో బాగుపడరు" అని జ్యోతిశాస్త్రం సమస్తం తమకే తెలిసినట్లు ఎంతో తేలిగ్గా అనేసేవారు.

అసమానం తను శ్రద్ధగా చదివితే వీళ్ళకు జెలసీ అనుకున్నాడు. పరీక్షలయ్యే ప్పుడు తెలిసింది. శుభ్రంగా తొడల మీద పుస్తకాలు పెట్టుకొని గబగబా రాసేస్తున్నారు సత్యం, రాజులు, బాళ్ళంపేన అరొక రకమైన విరక్తి కలిగింది కామేశానికి క్షణం.

"నీకు క్లాసొస్తే ఆ సినిమా చూపించి మాంచి పార్టీ ఇవ్వాలి తెల్సా!" అంటున్నారు రాజు-అంతలో బస్సొచ్చింది.

చక్కెర చుటూ చీమల్లా బెల్లం దగ్గర ఈగల్లా, న్యూస్ పేపర్ ఏజంట్ పద్మ విద్యార్థి మూకదమిచ్చి కొందరు, ఎగబడి కొందరూ దొరికిన కాడికి పేపర్లు లాక్కుని అంత పనిపేసి అందరూ తమ తమ నంబర్ల కోసం ఆతురంగా చూసుకుంటున్నారు.

అంతటా అలుముకున్న కాఫీరైటు (నకలు కు అమ్ముడుపోక కట్టపడి చదివిన కామేశానికి ఫలితం దక్కింది- సెకండ్ డివిజన్ ఏడాది పొడుగూ జల్సాగా తిరిగి కనీసం పరీక్ష ముందర్లో కూడా పుస్తకం పట్టని సత్యం. రాజులూ సెకండ్ డివిజనే ప్రతి క్షణమూ పట్టక్షణజీవి చెస్తున్న ఈ నామమాత్రపు పరీక్షలతో ఎందరు ఏమో ఉరుకు నష్టపోతున్నారో గదా! ఇంకా ఇంకా చదవాలనుకున్న కామేశానికాక్షణం చదువంటే చెగటు బుట్టింది.

మరీ పెద్దవాడు కాచుగాని డబ్బు కూడా ఏమీ నిలువలేని కామేశం ఏదైనా ఉద్యోగం చేసుకుని కష్టపడే తల్లిదండ్రులకు కాస్త తెరిపి ఇద్దామనుకుని ఆరోజు నుంచే వేట పారంభించాడు

నీరు లేపని ఎత్తజూస్తే నిండుకుండ ఎంతో బరువున్నట్టూ, నీరులేని కుండని నిండుదిగా ఎంచి ఎత్త జూస్తే అది మరీ తేలగ్గా వున్నట్టూ అనిపిస్తుంది

భద్రపు కుంటే తేలిగ్గా ఉద్యోగం దొరుకుతుందనుకున్న కామేశానికి దేశంలో తన లాంటి బి. వీ. తోకలు తగిలింపుకుని పనీ పాటా లేక ఎందరు తిరుగుతున్నారో అంచనా కట్టలేక పోయాడు ఒక ఎండాకాలంపోయిమరోఎండాకాలమొచ్చింది కామేశం గుండెల్లో ఆశ కూడా ఎండి పోయింది.

మద్దెల ఎలాగూ అప్రతిహత పలుకుతోంది. తనకు ఆడటం రాదని ఎందుకను కోవాలి. అప్పు సప్పుచేసి అదే ఈళ్ళో ఓ కిళ్ళి కొట్టు పెట్టుకుని కష్టపడుతూ రోజుకో నాలుగైదు రూపాయలు సంపాదిస్తూ రెండేళ్ళ కాలం నెట్టుకొచ్చాడు.

ఒక రోజు పోలీసు కానిస్టేబుల్చొచ్చి "మిమ్మల్ని ఎస్. ఐ. గారు పిలుస్తున్నా" రంటూ ఆశ్చర్యంలో తలమున్కలపుతున్న కామేశాన్ని పోలీసు స్టేషన్‌కు తోలు కెళ్ళాడు.

ఇనస్పెక్టర్ దుస్తుల్లో ఠీవిగా కూర్చున్ని వున్న ఆ వ్యక్తిని చూడగానే కామేశం క్షణకాలం తత్తర పోయాడు,

"హలో కామేశం! రా...ఏమిటలా వింతగా చూస్తావ్. నేనే. నీపాత మిత్రుణ్ణి రాజేంద్రను. ఐమీన్ రాజుని గుర్తు పట్టలేదూ!" కామేశం గుర్తించాడు. తను అంత కష్ట పడ్డా ఎల్ డి. సి, గుమాస్తాగా కాదు గదా, కనీసం బంట్రోతు పని గూడా దొరకడం గగనమై పోయిన రోజుల్లో ఇంత త్వరలో రాజుకు ఈఉద్యోగం ఎలా దొరికిందోనని ఆశ్చర్య పడుతున్నాడు

"నిన్ననే ఈఊరికి ట్రాన్స్‌ఫర్ అయ్యాను ఓసారి ఊరంతా రౌండ్ కొట్టొద్దామని మోటార్ సెకిల్‌పై బయల్దేరితే ఓ చోట కిళ్ళీషాపు ఎదుటుగా నువ్వు కనిపించావ్. అక్కడ మాట్లాడితే బాగుండదని ఇవాన్సు పంపిపిలిపించాను. తెలిసిందా?" అన్నాడు ఎస్. ఐ. రాజు కామేశం ఆశ్చర్యంనుంచి ఇంకా తేరుకోనేరేదు

"బెల్లం కొట్టిన రాయిలా ఏమిటా మౌనం" అంటూ రాజు చేపు మీద చరిచాడు కామేశం లెప్పలి కానేళ్ళు ఆ ఈ సంగతులు మాట్లాడి అరనికా ఉద్యోగం వచ్చిన వైనం గూర్చి మెల్లిగా అడిగాడు

"ఆ అదేగుండె నమస్తం హోం మంత్రి పదవిలో ఉన్నాయనకు ఎ. ఎల్ వీ ఎన్నికల లెంలో మూడాన్న బ్రెస్టర్లు అవన్నీ రాజకీయాలు నాకూ పెద్దగా వివరాలు తెలియవు నాకన్నా మానాన్నది పెద్ద బిరనువ్వలాగైనా బి ఏ తిరిగి. ఆ పిదప నాకొదిలేయ్! అనేశాడెప్పుడూ 'ఏలాగైనా' అనేది అర్థం చేసుకుని అలాగే అవలీలగా బి ఏ తిసేశాను ఏడాది తిరక్కముందే ఈ ఉద్యోగం ఎవరు చూస్తూ కూచుంది అంతా నెనే మాట్లాడేస్తున్నాను నువ్వూ ఏమైనా చెప్పు మరి ఎలా నడుస్తోంది కిళ్ళీషాపు!"

"ఆ! ఎదో బావలేక బతకటానికి అది కాస్త పనికొస్తున్నది"

"ఎంత సంపాయిస్తున్నావేటి!"

"అదెవగి రాలుపోన రోజుకి నాలుగెడు"

"నీ బతుకు బాగుపడ్డానికి నేనో ఉపాయం చెప్పనా?" మెల్లగా అన్నాడు ఇనస్పెక్టర్ రాజు చెప్పమన్నట్లు ఆశగా చూశాడు కామేశం.

"నేను ఈఊరికి రాగానే తెలుసుకున్న మొట్ట మొదటి విషయం-ఇక్కడ బాటెట్టు అనేవాళ్ళు చాలా మంది వున్నారు మాట్లాడుబడే ఊళ్ళలో ఇది గూడా ఓ పెద్ద సెంటరట"

"అంటే" 'మట్కా' 'బాకెట్టూ' అవేమీ అర్థంగాక అడిగాడు కామేశం

"మరి ఇంత బోళాగా బతికితే ఎలా గోయ్. అచొర రక్షమైన నెంబర్ల ఆట పావలా నుంచి పదులూ, వందల వరకు వందలు పట్ట అదృష్టం పరిషించుకుంటారు ప్రజలు రోజుకు రెండు మార్లు నెంబర్లు తెలుస్తాయి అదృష్టం వరించిన వారికి డెబ్బై రెట్ల పారితోషిక మందుచుంది టీట్లు వ్రాసిన వాడికి పదిశాతం కమీషన్ దొరుకుతుంది. ఇది ఎక్కువగా కిళ్ళీషాపులోనే వాయబడుతుంది. ఇక్కడున్న కిళ్ళీ షాపులాళ్ళు ఒక్కొక్కరు రెండు మూడు వందల దాకా వ్రాస్తున్నారట అంటే రోజుకు 20 నుంచి 30 దాకా సంపాయిస్తున్నారన్న మాట"

"....."

"నీకేం భయమక్కర్లేదు నేనున్నానుగా నువ్ 'ఈ' అను అన్నాడు రాజు

అందులోని లోతుపాటులేమీ తెలియని కామేశం ఇదంతా చెబుతున్నది పోలీసిన

(మిగతా 5వ పేజీలో)

దీనిలో రక్తమును బలపరచే ఐరన్, ఎముకలను దృఢపరచే కాల్షియమ్ మరియు శక్తిని కలిగించే మాల్ట్ సారము చేర్చబడినవి. మీకు లభించేది కేవలం మరియొక టానిక్ మాత్రమే కాదు కాని సంపూర్ణ ఆదనపు ఆహారం.

ఫలిత మేమనగా మీ బిడ్డకు జలుబు దగ్గు తదితర చిన్న చిన్న వ్యాధులను ఎదుర్కొనే శక్తిని కలిగించి దానిని చెక్కు చెదరకుండా నిలిపి యుంచుటకు షార్క్ ఫెర్రాల్ అత్యుత్తమం

మీ బిడ్డను బలిష్టంగాను, ఆరోగ్యవంతంగాను, పూర్తిగా రోజల్లా జవశక్తులతో నుంచుటకు షార్క్ ఫెర్రాల్‌ను నమ్మకంగా వాడండి. తుదకు డాక్టర్లు, తల్లులు, ఇప్పటికి ఇరువదియైదు సంవత్సరముల పైబడి షార్క్ ఫెర్రాల్‌ను నమ్మకంగా వాడుచున్నారు. ఇంక పిల్లల కంటూరా, దాని (అలాగే గాని లేక పాలతో) అత్యధిక రుచి ఎంతో ప్రీతి.

విటమిన్‌లు, ఖనిజములు మరియు మాల్ట్‌ల శక్తివూర్ణ కూడిక

షార్క్ ఫెర్రాల్

భారతదేశపు అత్యధికంగా అమ్ముడు పోతున్న టానిక్

ఆలెంబిక్ వారి నమ్మకమైన ఉత్పత్తి Alembic

కొహెడా సర్వతోముఖాభివృద్ధి

(8 వ పేజీ తరువాయి)

టీపాలు గ్రామాన్ని వెలుగుతో కాంతి వంతం చేస్తున్నాయి.

వ్యవసాయ ఉత్పత్తులు మూడింతలు పెరుగుదల

గ్రామంలో ప్రధానవృత్తి వ్యవసాయం. రసాయన ఎరువులు, అధిక దిగుబడి వంగడాలు, క్రిమి సంహారక మందులు, ఆధునిక వ్యవసాయ పరికరాల వాడకం వంటి వివిధ పద్ధతులను అనుసరించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను అధికం చేయడానికి రైతులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. 628 ఎకరాలలో ఐ. ఆర్. 8 జయవంటి అధిక దిగుబడి వరి వంగడాలను రైతులు విరివిగా వాడుతున్నారు. తద్వారా సగటు ఎకరా దిగుబడి మూడింతలు పెరిగింది. మామూలుగా ఎకరాకు 10 బస్తాలు మాత్రమే పండని పంట నేడు ఆధునిక పద్ధతుల ఫలితంగా ఎకరాకు 80 బస్తాలు పండిస్తున్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం యిక్కడి రైతులకు గోధుమ, బంగాళా దుంప నైవేద్యం అంటే ఏమిటో తెలియదు. ఇప్పుడు కొందరు రైతులు గోధుమ, బంగాళా దుంప, సంకర జన్య నైవేద్యం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న 12 నీటి పథకపు సిటి బావులకు గాను ఈ బావులకు విద్యుచ్ఛక్తి పంపు సెట్లు ఆయిల్ ఇంజనులు అమర్చినారు.

పాడిపరిశ్రమ

కొహెడా గ్రామంలో వ్యవసాయ రంగంలో అధికోత్పత్తికి కృషి జరగడమే గాక శ్వేతవిప్లవం కూడా కొనసాగుతున్నది ఇక్కడ పాలసరఫరా సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు. 50 నాండేడు గేదెలు, జర్సీ ఆవులు కొనుగోలు చేశారు. పాలు ముమ్మరంగాలభించే రుతువులో యీసంఘం రోజుకు 300 లీటర్ల పాలను పాల ప్రాజెక్టు వారికి సరఫరా చేయగలిగినారు. 41మంది సభ్యులతో యీసంఘం ప్రారంభించబడింది పాడిపశువుల కొనుగోలుకు ప్రతి సభ్యునికి రు. 1000ల చొప్పున రుణం యివ్వబడింది దాని ఫలితంగా రైతుల ఆదాయం పెరగడమేగాక కరువుపరిస్థితులలో యిది వారికి పెన్నిధిగా లభించింది.

విద్య

ఆనాటి రోజులలో కొహెడా మాత్రమే గాక రాష్ట్రమంతటా కొద్దిమంది ధనవంతులకు మాత్రమే విద్య పరిమితమై ఉండేది గ్రామంలో పాఠశాలలేదు. ఇప్పుడుయిక్కడ ఒక ఉన్నత పాఠశాలతోపాటు మూడు విద్యాసంస్థలు నిర్వహించబడుతున్నాయి. 1971-72 సంవత్సరంలో జరిగిన ఎస్. ఎస్. సి. పరీక్షలో యిక్కడి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులలో 72 శాతం మంది ఉత్తీర్ణులైనారు ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయని విదితమవుతుంది. వాటికి తోడు రాత్రి పాఠశాలలు కూడా ఉన్నాయి. దాదాపు 300 మంది వయోజనులు విద్యావంతులైనారు. మరింత ఎక్కువ మంది పిల్లలను ఆకర్షించడానికి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం పలో పూర్తి మార్పు చెందింది. వాస్తవానికి విద్యుచ్ఛక్తి సరఫరా అక్కడి ప్రజలకు వరప్రసాదంగా పరిణమించింది. దాని సహాయంతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడమే గాక గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి కూడా అవకాశం ఏర్పడింది. ఒక కలపకోత యంత్రం రెండు పార్టు కట్టర్ సంస్థలు, 4 హల్లర్ బియ్యం మిల్లులు, 4 పిండి మరలు రెండు మిరప, పసుపు నూర్పిడి యంత్రాలు 2 నూనె మరలు ఏర్పాటు చేయబడినాయి. పరికొన్ని పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సంపదాయకంగా పడంగం పనిచేస్తూ ఒక కలప కోతమిల్లు ఏర్పాటు చేసిన శ్రీ జి. నరసింహారావు తమ అభిప్రాయం తెల్పుతూ గ్రామాలలో హరిజనుల నిమిత్తం నిర్మించే యిండ్లకు అవసరమైన కలప సరఫరా చేస్తున్నానని, యీ మిల్లు ఏర్పాటుకు రు. 6,000లు పెట్టుబడి పెట్టాననీఅన్నారు. వ్యాపారం బాగా జరుగుతున్నది. సైకిల్ రిపేరర్‌గా ఉన్న పరోక్ష వ్యక్తి శ్రీ మహమ్మద్ జమాల్ మోటార్ మెకానిక్‌గా మారారు. విద్యుచ్ఛక్తి మోటార్లు ఆయిల్ ఇంజనులు, విద్యుచ్ఛక్తి మోటార్ వైండింగ్ యంత్రాలను బాగు చేయడం ద్వారా జీవనోపాధి గడిస్తున్నారు. ఇప్పుడు గ్రామంలో పది సైకిల్ టాక్సీ దుకాణాలు ఉన్నాయి. గ్రామంలో యిప్పుడు రేడియోలు, సైకిళ్లు చాలా నిత్యవాడకమైనాయి. పూరి పాకలు పెంకుటిళ్లుగా మారిపోయాయి.

కుటీర పరిశ్రమల రంగంలో ఉన్ని నేతపని గణనీయంగా అభివృద్ధి చెందింది. వాటికి తోడు చేనేత, కుమ్మరి పని మొదలైన వాటికి మంచి ప్రోత్సాహం ఇవ్వబడుతున్నది.

మహిళా సంక్షేమం

ఈ గ్రామంలోని మహిళలు చాలా ముందడుగు వేశారు. మహిళలు, పిల్లల సంక్షేమాన్ని నిర్వహించడానికి శ్రీమతి ఎస్. సావిత్రమ్మ అధ్యక్షతన ఒకమహిళా మండలి ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఒక కుట్టు కేంద్రం దుస్తుల తయారీ కేంద్రం పని చేస్తున్నాయి వాటి వల్ల గ్రామంలోని మహిళలు కుట్టుపని అల్లికం పని నేర్చుకోవడమేగాక కొంత సంపాదించేందుకు కూడా దోహదం కలిగింది. ఇక్కడి మహిళా మండలి అందరి ప్రశంసలను అందుకున్నది. యునిసెఫ్ వారు ఒక కుట్టు మిషన్‌ను, ఒక ట్రాన్సిస్టర్ రేడియోను యీ సంస్థకు బహూకరించారు గ్రామంలోని అనేక మంది మహిళలు స్వంత కుట్టు మిషనులను ఏర్పాటు చేసుకుని కుటుంబానికి అవసరమైన దుస్తులను తయారు చేస్తున్నారు. 100 మంది బాలబాలికలతో ఒక బాలవాడి కూడా నిర్వహించబడుతున్నది.

పౌష్టిక ఆహార కార్యక్రమంక్రింద ప్రతి శుక్రవారం, సోమవారం రోజులలో 100

(మిగతా 6వ పేజీలో)

సావిత్రి

(3వ పేజీ తరువాయి)

సంతోషంతో చప్పట్లు కొట్టింది.

"సావిత్రిగారూ! మీ కంఠం అబ్బ! ఎంత తియ్యగా ఉందనుకున్నారు! రేడియోలో మీరెందుకు పాడరు? సినిమాలో ప్లే బాక్ గాయకురాలుగా ఎందుకు చేరగూడదు?" అని ప్రశ్నించింది ఆవేశంగా.

"అవకాశం రాలేదు అయినా నా పాట అంత బాగుందని నాకు నమ్మకం లేదు" అన్నది. "పట్టి మాట! నా ఫ్రెండ్ ఒకాయన సినిమాలో ఉన్నాడు అతనికి నిన్నుగూర్చి రాస్తాను. సినిమాలో పాడేందుకు గమ్మంటే మీరు రానని తిరస్కరిస్తారేమో - అలా అయితే నా మాట పోతుంది. ఏమంటారు?" అన్నది మళ్ళీ పద్మ.

"అలా అనను. నీ మాట దక్కించేందుకైనా నేను సినిమాలో పాడతాగా" అన్నది సావిత్రి నవ్వుతూ—

పర్దా ఆగింది.

"మరి సినిమాటైం అయింది వెళ్దాం పదండి" అని లేచింది పద్మ. బాబీ చూసుకుంటూ. "నువ్వుకూడా రావాలి సావిత్రీ!" అన్నది కల్యాణి

"నేనురాను - నేను వంటచేసుకోవాలి" కల్యాణి సావిత్రి నడుంచుట్టూ చెయ్యి వేసింది. "నువ్వు తప్పక రావాలి"

"మీరు సినిమాలు చూడరా?" అడిగింది పద్మ.

ఎందుకు చూడను? కాని అప్పుడప్పుడూ చూస్తాను.

"అలా అయితే మీరు రానిదే మేము వెళ్లేది లేదు." సావిత్రి బలవంతంగా బయలుదేరక తప్పలేదు. ముగ్గురూ కారెక్కారు. డ్రైవర్ అడిగాడు. "ఏ సినిమాకు పోవాలమ్మా" అని.

"బస్తీలో భూతం" చటుక్కున సమాధానం చెప్పింది పద్మ.

సావిత్రి బయటికి చూస్తూ "మనుషులు మారాలి' బాగుందన్నారు" అన్నది. పద్మ మూతి ముడుచుకుంది "అదేం బాగా లేదు. చెత్త! అంతా ఏడ్పులూ మొత్తుకోళ్లు' అని గొణుక్కున్నది.

కల్యాణి "మనుషులు మారాలి" ఆడే సినిమాహాలుకే పోనిమ్మన్నది. కారు సాగిపోతూ ఉంది. సావిత్రి పద్మ వంక చూచి "ఆ సినిమా మీకు చెత్తా?" అన్నది "నేను చూచాను — శారద నటన అద్భుతంగా ఉన్నది" అని పలికింది కల్యాణి. "శారద నటన కోసమా ఈమె సినిమాకు వచ్చేది? సంఘ వ్యవస్థలోని కుళ్ళు మూలంగా కోటానుకోట్ల కష్టజీవులెలా మలమలా మాడిచస్తారో చూడటానికి కాదన్నమాట! ఏం మనుషులు? పట్టుచీర దంబమే" అనుకుంటుంది సావిత్రి.

సినిమా చూస్తున్నంతసేపూ పద్మ ఏదో చెయ్యరాని నేరం చేస్తున్నట్లుగా చీదరించుకుంటూనే ఉంది. అత్యంత విషాద సన్నివేశాల్లో నయితం పద్మ "వెధవగోల! రోజూ బయట చూసేదికాక ఇక్కడా ఇదేనా? క్లబ్బు డాన్సులా లేవు-మన్నా లేదు" అంటూంది. "ఇంటర్వల్" సమయంలో పద్మ పైవరుసలో కూర్చున్న విలాస పురుషుల్ని చూచి-"మోహన్!" అని చెయ్యి ఊపింది. సావిత్రి తల తిప్పి చూచింది. కల్యాణి "నీ కెందుకు మోహనుతో?" అని చెల్లగా మందలించింది. పద్మ వినిపించుకోలేదు. "మోహన్! ఏం బాగుందని సినిమాకు వచ్చావ్" అంది. మోహన్ "కర్లీఫ్"తో అద్దాలు తుడుచుకుంటూ "వాట్! మీరూ వచ్చారా? ఆ మెవరు? ఓ కొత్తగా మీ యింట్లో చేరిన పంతులమ్మ కదూ కల్యాణిగారూ!" అన్నాడు ముందు వరుస కుర్చీల మీదికి వాలుతూ.

"బాను! ఈమెగారి సలహా మీదే ఈ కల్యాణి నన్ని సినిమాకు లాక్కొచ్చింది" అన్నది పద్మ.

"అబ్బ! బుద్ధిగడ్డితిని వచ్చాను. పిక్చర్ బోర్ కొడుతూంది. మధ్య లేచిపోతే డబ్బు దండగ అని అలాగే కూలబడ్డాను" అన్నాడు వెకిలిగా నవ్వుతూ ఏదో జోక్ వేసిన వాడిలా మోహన్.

సావిత్రి సినిమా మధ్యలో వచ్చేకన్నీరు ఆపుకోలేక పోతోంది. పద్మ అటు ముఖం లోకి చూచి-"ఛ,ఛ, అలా ఏడుస్తారేమిటి? అదంతా చటుల బాకచక్యం- అంతే కాని రెజమనుకున్నారా?" అన్నది. కల్యాణి నిండో సారి చూస్తున్నా కన్నీరు పైట చెంగుతో ఒత్తుకుంటూనే ఉంది.

* * *

(3)

రెండునెలలకాలం ఇట్టే గడిచిపోయింది. సావిత్రి ఆ యింట్లో వారి విషయాలు చాలా తెలుసుకున్నది. లాయర్ భానుమూర్తి ఆయన భార్య వర్ధనమ్మకు భాస్కర్, కల్యాణి ఇద్దరే సంతాన.. భానుమూర్తి ఎంత సంపాదించాడో తెలియదు భూములు ఇళ్లు, పంచదార ఫ్యాక్టరీలో షేర్లు, వడ్డీ వ్యాపారం వగైరా పనులన్నీ చూచుకునేందుకు బాలామంది నౌకర్లు ఆయన క్రింద ఉన్నారు. కొడుకు బి.ఏ. పూర్తి చెయ్యగానే ఆ బాధ్యతలన్నీ నెత్తిమీదవేసి, ఆయన కోర్టు వ్యవహారాల్లో తీరికలేకుండా మునిగిపోయ్యాడు. ఉన్నట్టుండి దుక్కలా ఉన్న భానుమూర్తి "కాన్సర్"మారికి బలి అయ్యాడు. వర్ధనమ్మ తన ఒక్కగానొక్క కూతురుకు అతివైభవంగావివాహం చేసింది. అల్లుడు అమెరికాలో "డాక్టరేట్" చదవను వెళ్ళడంచేత కల్యాణి అన్నగారి ప్రోత్సాహంతో బి.ఇ.డి. చదివి కాలక్షేపానికి ఆ వూళ్లోనే ఉపాధ్యాయినిగా చేరింది, భర్త అమెరికానుండి తిరిగి రాగానే ఆమె అత్తవారింటికి వెళ్ళిపోతుంది.

సావిత్రి కల్యాణి ఇంటగా రోజూ స్కూలుకి వెళ్లివస్తారు. సావిత్రి స్వయంగా వంట చేసుకుంటుంది, భోజనం చేస్తూ కల్యాణి మంచితనాన్ని జ్ఞప్తికి తెచ్చుకొని కరిగిపోతుంది. మోహన్ తరచుగా ఆ యింటికి వచ్చేవాడు వచ్చినప్పుడల్లా అటూ ఇటూ తారట్లాడే సావిత్రిని చూచి మరీ పోయ్యేవాడు. అతని చూపులు సావిత్రికి భయం కలిగించేవి. మోహన్ ఆ యింట్లో యజమానిలా ప్రవర్తించేవాడు పని మనుషుల్ని అవమానించేవాడు- అతడు వర్ధనమ్మకు దూరపు బంధువు- భాస్కర్‌కు హైస్కూలులో క్లాస్‌మేట్ ప్రస్తుతం వాళ్ళ లావా దేవీలు చూచే గుమాస్తా.

ఒకనాడు కల్యాణి సుడిగాలిలా సావిత్రి రూమ్‌లో ప్రవేశించింది. ఆమె చేతిలో ఒక కవర్ ఉంది. సావిత్రి లీలగా ఆ కవర్ వైపు చూచి అది అమెరికా నుంచి వచ్చినట్లుగా ఊహించి నవ్వింది.

"నవ్వొకాదు సావిత్రి నేను ఐదారు రోజుల్లో వారి వెంట అత్తగారి యింటికి వెళ్ళాలి. వారు అమెరికానుంచి నేరుగా ఇక్కడికే వస్తున్నారు. నన్ను తీసుకునే వెళతారట!-

సావిత్రి ముఖంలో సంతోష విషాదాచ్ఛాయలు విచిత్రంగా వెలిగాయి కల్యాణి మళ్ళీ అన్నది. వారి వెంట వెళ్ళాలని వారితోనే ఉండాలని ఎంత ఉవ్విళ్లూరుతున్నానో అబ్బ! చెప్పలేకుండా ఉన్నాను"- అని సావిత్రి భుజాల మీద రెండు చేతులూ వేసి, "నిన్ను విడిచి పోవాలంటే నా హృదయం కంపించి పోతుంది మైడియర్" అన్నది. సావిత్రి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. తన సర్వస్వం చేయిజారి పోతున్నంతగా ఆమె చిత్తం ఉడికి పోతోంది. సావిత్రి చెంపల మీద జారిన కన్నీటి బిందువుల్ని తన చేతితో తుడిచి కల్యాణి ఓదార్చింది. "నేను నాలుగడుగులు దూరమైనా మన హృదయాలు ఎప్పుడూ దగ్గరే ఉంటాయి. మన స్నేహాలత ఎన్నటికీ వాడదు. నేను లేకున్నా నువ్వు మా యిలు వదలవద్దు. అన్నయ్యతో అమ్మతో నీ విషయం మరీ మరీ చెబుతాను. నీ కేం కావలసినా అన్నయ్యను అడుగు నేను అప్పుడప్పుడూ వస్తూ ఉంటాను. వారం వారం ఉత్తరాలు రాసుకుంటూ ఉందాము."

సావిత్రి మౌనంగా తల ఊపింది కల్యాణి లేని ఆ యింట్లో తానెలా ఉండటమో ఆమెకు అనూహ్యంగా ఉంది.

(ఇంకా ఉంది)

మట్కా మహిమ

(8 వ పేజీ తరువాయి)

స్పెక్టరూ అందులో స్నేహితుడు కూడా. "ఊ" అనేశాడు.

ఆ ఊళ్ళో 'మట్కా' ఏజంటు మరెవరో కాదు "మన పాత మిత్రుడు సత్యమే" నని రాజు చెప్పగానే మరిత ఆశ్చర్యం కలిగింది కామేశానికి

"ఇన్ని రోజులుగా నేనీ చౌరస్తాలో కిళ్ళీషాపు నడుపు తున్నానా? ఒక్కరోజైనా సత్యం కనిపించ లేదేం మరి"అడిగాడు కామేశం.

"వాడిప్పుడు చాలా పెద్దవాడు బార్లో తప్పించి కాలి నడకన ఎక్కడికీ పోడు. సికెలా కనిపిస్తాడు?" అని చెప్పి రాజు అడ్రసు చీటి ఇచ్చాడు.

అంత అయోమయమనిపించగా ఏమేమో ఆలోచించుకుంటూ 15 నిమిషాల్లో ఆ అడ్రస్ గల చోట కెళ్ళాడు.

దేవేంద్రభవనంలా ఉందా బంగళా గేటు వద్ద ఏనుగులా ఉన్న పఠాను గూర్ఖాను చూడగానే కామేశానికి అడగడానికి భయమైంది. అంతలో ఆ గూర్ఖాయే అడిగాడు.

"తుమ్హారా నాం కామేశ్ హైక్యా?"

హిందీ మాట్లాడడం సరిగ్గా రాకున్నా అర్థం చేసుకోగల కామేశం "హాఁ" అన్నాడు.తన పేరు పిడికెలా తెలుసోనని తబ్బిబ్బవుతూ.

"తుంకో సాబ్‌నే అందర్ భేజ్‌నోకో బోలా జావ్, అందర్‌జావ్" అంటూ లోనికి పంపించాడు వాడు. కామేశం మరీ హైరాన పడి ఇదేదో ఇంద్రజాలంలా వుందే అనుకుని లోనికి నడుస్తూ డ్రాయింగ్ రూంలో కూర్చున్న సత్యంను చూసాడు ఎంత పాత చనువున్నా ప్రస్తుతం అతని హోదాను చూసి వినయంగా రెండు చేతులూ ఎత్తి దండం పెట్టాడు. సత్యం చిరునవ్వుతో కుర్చీలోంచి లేవకుండా తల ఊపకుండా ప్రతి నమస్కారంగా రెండు కుడి చేతి వ్రేళ్ళు అలా లేపి ఇలాదిం చేశాడు.

"నువ్వొస్తున్నట్టు నాకెలా తెలిసిందని ఆశ్చర్య పడుతున్నావ్‌గదూ! వది నిమిషాల క్రితం రాజు ఫోన్ చేశాడు. సంగతంతా చెప్పాడులే"

"....."

మరేం భయపడకు. ఈ ఊళ్ళోవున్న కిళ్ళీ షాపుల వాళ్ళు సగానికి పైగా ఈ మీట్లు వ్రాసి బాగా సంపాయిస్తున్నవారే"

"....."

"చట్ట ప్రకారం ఇది నేరమే ఐనా ఏ పోలీసువాళ్ళు మనల్ని ఏంచేయరు. అందర్కీ వారు సంపాయించే జీతంకన్నా నెల నెలానే నిచ్చే మామూళ్ళే ఎక్కువ అందరి నోళ్ళూ, చేతులూ అలా కట్టేశాను ఇక ఇనస్పెక్టరు గూడా మన వాడేనాయె వాళ్ళనాన్నగారికి చెప్పి మన వ్యాపారానికి ఢోకా వుండదని చెప్పి నేనే వాణిక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించాను.వాడికీ వుంది నెల కైదు వందల మామూలు నీషాపు చౌరస్తాలో ఉంది కనక కనీస 20 రూపాయల కమీషన్ వరకైనా అక్కడ చీటు వ్రాయవచ్చు" అని వాటి పద్ధతులన్నీ చెప్పి సత్యం కామేశానికి ఏవో కొన్ని బుక్కులిచ్చి పంపించాడు.

* * *

"హలో! ఇనస్పెక్టర్ రాజు స్పీకింగ్"

"ఆ!నేనే సత్యంనుమాట్లాడుచున్నాను. ఏమిటి విశేషాలు"?

"సత్యం! కొంప మునిగేట్టుంది.ఈరోజు కొత్త ఎస్. పి. గారొచ్చారు. డైరెక్ట్ రిక్రూట్ మెంటట నాకూ వాడు కొత్తే. 'మట్కా' కేసు లేమైనా పట్టుక రమ్మంటున్నాడు. ఈ ఊళ్ళో 'మట్కా' బాగా ఆడుతున్నారని ఎవరో రిపోర్టిచ్చారట. ఎలా?"

"అలాగా! పాతవాజ్జెవన్నెనా పట్టుకెళ్ళే నాలుగు తన్నగానే వాడు మిగతా ఏయే కిళ్ళీ షాపుల్లో చీట్లు రాస్తున్నారో వివరాలందజేసాడు. ఎస్. పి గార్కి కావలసింది కేసే గనక, నిన్నట్నించే ప్రారంభించిన మన కామేశం ఉన్నాడు గదా! పిచ్చి మాలోకం, వాణ్ణి లోనికి తొయ్. ఏమీ బయట పెటలేడు. ఎస్ పి విషయంలో నేను మీ నాన్నతో మాటాడొస్తాను"

"గుడ్ ఐడియా! సరే!అలాగే"

* * *

ఒక్కరోజు చీటీలు రాసిన దానికి నెల రోజుల పాటు కోర్టు చుట్టూ తిరిగి చెయ్యని నేరానికి ఆరు నెలల జైలు శిక్షకన్నా అయిదొందల జరిమానా చెల్లించడమే ఉత్తమమనుకుని ఉన్న కిళ్ళీ షాపు తెగనమ్మి ఆ క్షణం నించీ తెగ ఆలోచించి ఆఖరాకే ఓ నిర్ణయాని కొచ్చాడు కామేశం. ఆ ఊరికి క్రొత్తగా వచ్చిన ఎస్. పి. గారు మంచి వాడని తెలిసి విషయమంతా విపరించటాని కెళ్ళాడు. ఆయన ఆ రోజే ట్రాన్స్‌ఫర్ ఐనాడని తెలిసి తిన్నుడె ఇంటి దారి పట్టాడు" పేదవాడి కోపం పెదవికి చేటైతే- పెద్ద వాళ్ళతో స్నేహం బ్రతుకే చెట"ని మనసులో అనుకుంటూ.

మైసూరు స్టేట్ లాటరి టికెట్టు

45వ డ్రా
డ్రా తేది 31-12-72

ఒక రూపాయి పెట్టి కొని ఒక లక్షకు మార్చుకుంటారేమో!

బంపర్ బహుమతి రు.1,00,000

4 మొదటి బహుమతులు రు. 25,000

4 రెండవ బహుమతులు రు. 10,000

20 మూడవ బహుమతులు రు. 5000
40 నాల్గవ బహుమతులు రు. 1000
80 అయిదవ బహుమతులు రు. 500
1200 ఆరవ బహుమతులు రు. 100
2000 ఏడవ బహుమతులు రు. 50

మరియు వేల సంఖ్యలో ఆశ్చర్యకరమైన కన్సోలేషన్ బహుమతులు. 6000కు పైగా గెలువగల బహుమతులు

మైసూరు స్టేట్ లాటరి

సులభంగా ధనవంతులు కావడానికి సులభ మార్గం!

ఏకైక విక్రయం ఏజంట్లు
మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్
(లాటరీ విభాగము) 'హరినివాస్' 36, కన్నింగ్‌హామ్ రోడ్డు, బెంగుళూరు-52 టెలిఫోను: 26713
బ్రాంచీలు: బొంబాయి-34. న్యూ ఢిల్లీ-1. మద్రాసు-1

msa-msi-297-B TEL.

Get a taste for adventure..... Go with RED KNIGHT!

Bold, brave, yet soft-hearted **Red Knight** is a Whisky that dares to be different .... Its matured, mellow *taste and rich bouquet makes it distinctive!* Get a taste for adventure .... Go with **Red Knight** today.

Manufactured by
KHODAY DISTILLERIES PRIVATE LTD.
Bangalore.

A Quality Product from
THE HOUSE OF KHODAYS
ESTD. 1894

FOCUS.KDP.460.